# ప్రశ్నమార్గ (II)

(సంస్కృతజ్యోతిషగ్రంథం)


కర్త

## విశ్వనాథ

ఆంధ్రీకరణ

## పి. యం. గోపాలాచారి


వెల రు. 500 పోస్టేజి అదనం


8008090190
9246426035

Sumukha7777@gmail.com

# ప్రశ్నమార్గ :
# సప్తదశో ఽ ధ్యాయ:
## 17 వ అధ్యాయము

ఆయుర్నిరూపణా దూర్ధ్వం వివాహ ప్రశ్న ఉచ్యతే ।
కదా హి సమయో ఽస్యేతి తథా చ ప్రశ్నసంగ్రహ: ॥ 1

గడచిన అధ్యాయాలలో ఆయుర్దాయ నిర్ణయాన్ని గురించి చర్చ చేసి ఉన్నాము. వివిధ ఆయుర్దాయాలువాటి నిర్ణయ విధానాలు (అంశాయుర్దాయము, పిండాయుర్దాయము మొదలైనవి)ఏ ఏ విధంగా నిర్ణయించాలోచర్చించి ఉన్నాము. ఈ విధానాలు ప్రశ్నజాతకంలో, జన్మజాతకంలో కూడా ఉపయోగింప వీలు అవుతుందని చెప్పడం జరిగినది. ఆయుర్దాయము బాగా ఉన్న వ్యక్తులకే జాతకాలలో చెప్పబడిన ఫలితాలు అనుభూతిలోనికి వస్తాయి. ఈ అధ్యాయంలో వివాహ సంబంధిత విషయాల గురించి చర్చిస్తాము. వివాహము అనేది ఎప్పుడు జరుగుతుంది అనే ప్రశ్న మనస్సుకు తోచి అడగబడడం జరిగిన తరువాత ఈ క్రింది విధంగా ఫలితం చెప్పవలసి వస్తుంది.

కన్యాయా: పురుషస్య చ ప్రథమతో నిర్ణీయ చాయు : పునస్
సంతానాఖ్యతిథిం తతశ్చ సకలం దైవజ్ఞవర్య స్తత: ।
భావి ప్రశ్నవిలగ్నతో ఽ పి నిఖిలం పాణిగ్రహం కారయేత్
సంతానాయ యత: ప్రయాతి నితరాం ప్రీతిం పితా చాంగనా ॥ 2

అవివాహితులైన స్త్రీ పురుషుల యొక్క ఆయుర్దాయాన్ని తొలుతగా నిర్ణయించి వారిరువురికి సంతాన ప్రాప్తికి అవకాశాలున్నాయా? లేవా? అని కూడా ముందుగా పరిశీలించాలి. సంతాన విషయ పరిశీలనకు సంతాన తిథి మొదలైన సాధనలను వాడాలి. ఆ తరువాత ప్రశ్న జాతకం జన్మజాతకం ద్వారా వీరిరువురికి వివాహం అనుకూలమా? ప్రతికూలమా? అనే దానిని నిర్ణయించి వారి వివాహానికి ఒప్పుదలను చెప్పాలి. వివాహమనే ప్రక్రియ సంతాన ప్రాప్తి ఫలితమునుద్దేశించియే కదా జరుగుతుంది.

ఇతి వివాహప్రశ్నస్య అస్త్యేవ అవశ్యకార్యతా

ఈ విధంగా ప్రతి వ్యక్తి జీవితంలో వివాహ ప్రశ్నకు ఆవశ్యకత ఏర్పడుతుంది.

బృహస్పతి స్తథా చాహ మాధవీయే చ మాధవ: ।
దైవజ్ఞం భక్తితో నత్వా సంపూజ్యాదౌ యథాబలం
ఉడునీ నామనీ చోక్త్వా సంపృచ్ఛేత్ సకృదేవ తు ॥ 3

బృహస్పతి మరియు మాధవా చార్యులు మొదలైన వారు ఈ క్రింది విధంగా చెప్పి ఉన్నారు. భక్తి భావంతో దైవజ్ఞులను సమీపించి తమకు వీలైన రీతిలో వారిని సంతుష్టులుగా చేసి వివాహము అవసరమైన వధూవరుల పేరును నక్షత్రమును చెప్పి వివాహ సంబంధమైన ప్రశ్నను అడుగవలెను.

ప్రశ్నలగ్నవశత: కరగ్రహే భావి శంసతు శుభాశుభం బుధ : ।

స్యా ద్వివాహ వదిహ గ్రహస్థితి: సప్తమే తు శుభదా శుభగ్రహా :॥ 4

ప్రశ్న లగ్నాన్ననుసరించి అప్పటి గ్రహస్థితిని పరిశీలించి పండితుడైన దైవజ్ఞుడు శుభాశుభఫలితాలను చెప్పాలి. దీనికి 7వ భావాన్ని స్వీకరించాలి. 7వ భావంలో శుభ ఫలితాలనిచ్చే శుభ గ్రహాలుంటే వివాహం జరుగుతుందని గట్టిగా చెప్ప వచ్చు.

ఇతి వివాహ విషయ ప్రశ్న ఏష కీదృక్ భవేదితి ।
జిజ్ఞాసా యది చేత్ తర్హి తత్ప్రకారో z ధ కథ్యతే ॥ 5

వివాహ విషయానికి సంబధించి ప్రశ్న ఏ విధంగా ఉంటుంది? దానికి దైవజ్ఞుడు ఎలా సమాధానం చెప్పాలి ? అనే విష యాలు క్రింద వివరింపబడుతుంది.

కన్యకేయ మనేనోఢా భర్తృపుత్రాది సంయుతా ।
భవితా కిం ను కిం నో వా వివాహ ప్రశ్న ఈదృశ : ॥ 6

ఈ కన్యకకు నేను అనుకొన్న లేదా నేను తెచ్చిన వరునితో వివాహం జరుగుతుందా? జరుగదా? భర్తతో, సంతానంతో కలకాలం వైవాహిక జీవితాన్ని సాగిస్తుందా? అని తెలుసుకోగోరుతున్నాను అని పృచ్ఛకుడు దైవజ్ఞుని ప్రార్థించవలెను. ఇలా వివాహ ప్రశ్న సాగుతుంది.

వధ్వా వరస్యా ప్యుడు నామ చోక్త్వా ప్రశ్న స్తథా ప్యేష వధూప్రధాన: ।
లగ్నా త్తతో z స్యా మదతశ్చ పత్యు: వాచ్యం హి లక్ష్మే హ గురుస్తథాహ ॥ 7

వధువు యొక్క మరియు వరుని యొక్క పేర్లను జన్మ నక్షత్రాన్ని జ్యోతిష్కునకు తెలిపిన తరువాత దైవజ్ఞుడు ప్రశ్నజా తకం తయారుచేసుకోవాలి. ఆ జాతకం వధువుదిగా తలచాలి. లగ్నం నుండి వధువుకు సంబంధించిన విషయాలను, 7వ భావం నుండి వరునికి సంబంధించిన విషయాలను పరిశీలించాల అని బృహస్పతి నొక్కి వక్కాణించి ఉన్నారు.

ఏవం భర్తృస్వభావాదివయో గుణ సుఖాది చ ।
సప్త మర్హాత్ భవంత్యే వం లగ్నాత్ కన్యా గుణాదయ: ॥ 8

ఈ విధంగా జాతకంలో 7వ భావ ఆధారంగా వరుని యొక్క గుణ స్వభావ సుఖమయ జీవితాదులను పరిశీలించాలి. లగ్న భావం నుండి కన్యకు సంబంధించిన వివరాలను చెప్పగలగాలి.

యది నీచారిగో లగ్న మారూఢం వా న పశ్యతి ।
అర్క:(స్త్రియ: పితా నాస్తి మాతేందు: చేత్ తథా విధ: ॥ 9

సూర్యుడు నీచుడై గాని శత్రు స్థానంలో గాని ఉండి లగ్నాన్ని గాని, ఆరూఢలగ్నాన్ని గానీ వీక్షించకుంటే ఆ కన్యకు తం డ్రి లేడని చెప్పాలి. ఒక వేళ చంద్రుడు ఇట్టి పై స్థితిలో ఉంటే కన్యకకు తల్లి లేదని చెప్పాలి.

లగ్నారూఢయో రస్తం యదార్క శ్శత్రు నీచగ: ।
న పశ్యతి పితా పుంస: నాస్తి మాతా శశీ యది ॥ 10

# అష్టాదశోऽ ధ్యాయ:

18 వ అధ్యాయము

లిఖ్యతే సంతతి ప్రశ్న: తత్ర ప్రథమ ముచ్యతే ।
కార్యం ప్రశ్నోऽ ఖిల: కాలే శుభదే నితరా మితి ॥ 1

ఈ అధ్యాయంలో సంతాన ఫల సిద్ధికి చెందిన ప్రశ్నల ఫలితాన్ని వివరించబోవుచున్నాను. శుభసమయంలో ప్రశ్నించడం మంచిది

శస్యా భర్తృ సమీరితాత్మజననే కాలస్య మాహాత్మ్యత:
గర్భం లబ్ధవతీ పురా పరిణతాప్యల్పై రహోభి ర్యత: ।
తస్మాత్సర్వజనై శ్శుభే తు సమయే సల్లగ్నఖేటస్థితౌ
భార్యాపుత్ర ధనాదిలభ్య కథన స్మృత్యాది కార్యం సదా॥ 2

అన్నీ పనులు శుభ సమయాల్లో నిర్వహించడం మంచి ఫలితాల నిస్తుందని మనకందరికీ తెలుసు. అలాగే భార్యాభర్తలిద్దరు శుభకాలాల్లో సంయోగం చెందితే సత్ సంతాన ప్రాప్తికి ఎక్కువ అవకాశాలుంటాయి. వివాహాది శుభ కార్యాలన్నీ లగ్నం, ఇతర గ్రహాలు శుభస్థానాల్లో ఉన్నప్పుడు చేయడం కోరిన మంచి ఫలితాల్నిస్తాయి.

పుంసోऽ స్య యోషిత్యేతస్యాం పుత్ర: కిం భవితా న వా ।
ఇతి దంపతీ నామర్క్షాణ్యుక్త్వా పృచ్ఛతు సంతతిం ॥ 3

సంతానానికి సంబంధించిన ప్రశ్న ఈ విధంగా ఉండాలి. ఈ జన్మ నక్షత్రం, ఈ నామధేయం గల ఈ వ్యక్తి, ఈ జన్మ నక్షత్రం, ఈ నామధేయం గల భార్యయైన వ్యక్తి ద్వారా సంతానాన్ని పొందగలడా?

ఇతి సాధారణోऽ యం దంపత్యో: ప్రశ్న:ఖలు
తథాపి తాస్త్ర్యారూఢత శ్చింత్యా తథా తు ప్రశ్న సంగ్రహ:

సంతాన ప్రాప్తికి సంబంధించిన ప్రశ్న విషయంలో భార్యాభర్తల ఇద్దరి వైపు నుండి పరిశీలింపవలసిన అవసరం ఉంది. ప్రశ్నకాలంలో తయారు చేసిన జాతకంలో లగ్నం నుండి పురుషునకు సంబంధించి, ఆరూఢ లగ్నాదిగా స్త్రీ సంబంధించి పరిశీలించాలి.

ఆరూఢేశ శ్శుభపతి స్తౌ ద్వౌ చ మూఢౌ యది స్యాత్
దుష్టం క్షేత్రం పునరిహ వివాహోస్తు సంతాన సిద్ధ్యై ।
యద్వా మూఢా వుదయ సుతపౌ బీజదోషోऽ త్ర విష్ణు:
విప్రాశ్చార్చ్యా స్తనయ జనయేచ్చాత్మజాప్తి ర్విదోషే ॥ 4

ప్రశ్న జాతకంలో లగ్నాధిపతి మరియు నవమాధిపతి ఇద్దరు మూఢత్వాన్ని పొందితే క్షేత్రంలో (అనగా స్త్రీ గర్భ సంచిలో) లోపముందని చెప్పాలి. అదే లగ్నాధిపతి మరియు పంచమాధిపతి ఇద్దరున్నూ మూఢత్వాన్ని పొందితే బీజంలో (అనగా పురుషుని వీర్యకణా

ల్లో) లోపం అని నిర్ణయించాలి. మొదటి లోపాన్ని సరిదిద్దడానికి ఆ పురుషుడు మరల వివాహమాడాలి. రెండవ లోపాన్ని సరిదిద్దడానికి వారు విష్ణువును, బ్రాహ్మణులను పూజించాలి.

ఆరూఢార్క్షాదుపచయగతే లగ్నభాదన్యథేందౌ
స్త్రీత్వే పుంస్త్వే యది తదుభయో రుద్గమే వాపి వహ్నే: ।
లగ్నారూఢాదిషు చ వనితా భృంగ గో సింహ గేషు
ద్వౌ వా జైవే ప్యుపరతఫలే దుర్లభా పుత్రలబ్ధి: ॥ 5

చంద్రుడు ఆరూఢ లగ్నం నుండి 3,6,10,11(ఉపచయ) స్థానాల్లో, లగ్నం నుండి 2,4,5,7,8,9,12(అనుపచయ స్థానాల్లో) ఉండినా, ఆరూఢ లగ్నం స్త్రీ రాశియై ఉండి లగ్నం పుం రాశియైనా, లగ్నోదయం అగ్ని తత్వంలో ఉండినా, ఫలదం కాని వృక్షాన్ని సూచించే నక్షత్రంలో గురువుండినా సంతాన ప్రాప్తికి అవకాశాలు తక్కువ అని చెప్పాలి.

నరాణాం చానపత్యత్వం దత్తపుత్రాది లక్షణం ।
పుత్రశోకాల్పపుత్రత్వం బహుపుత్రత్వం ఉచ్యతే ॥ 6

సంతాన ప్రాప్తి లేకపోవడం, దత్తత, పిన్ననాడే సంతాన మరణం, అల్ప సంతాన ప్రాప్తి, అత్యధిక సంతాన ప్రాప్తి ఇత్యాది విషయాలు ఇక చర్చింపబడతాయి.

గురు లగ్నేశదారేశ పుత్ర స్థానాధిపేషు చ ।
సర్వేషు బలహీనేషు వక్తవ్యా త్వనపత్యతా ॥ 7

లగ్న, పంచమ, సప్తమాధిపతులు మరియు గురువు బలహీనులైతే సంతానం లేకపోవడానికి అవకాశాలెక్కువ.

పుత్రాస్థాన గతే పాపే తదీశే నీచ సంస్థితే ।
శుభ దృష్టి విహీనే చ వక్తవ్యా త్వనపత్యతా ॥ 8

శుభగ్రహ సంబంధం లేకుండా, పంచమ భావంలో పాపగ్రహాలుండినా, పంచమ భావం పాపకర్తరి యోగం పొందినా సంతాన అవకాశాలు ఉండవు.

గురులగ్న హిమాంశూనాం పంచమస్థై శ్చ పాపకై: ।
శుభ దృష్టి విహీనైశ్చ వక్తవ్యా త్వ నపత్యతా ॥ 9

లగ్నం నుండి కాని, పంచమ భావం నుండి కాని, గురువున్న రాశి నుండి కాని పంచమ రాశిలో పాపగ్రహాలుంటే అనపత్యత అనగా సంతానం లేకపోవడం సూచితమౌతుంది.

పుత్రస్థానే బుధ క్షేత్రే మందక్షేత్రే z థవా సతి ।
మందమాందియుతే దృష్టే తదా దత్తాదయ స్సుతా: ॥ 10

బుధునకు, శనికి చెందిన రాశులు అనగా మిథున కన్యలు, మకర కుంభాలు పంచమ భావాలయి శని గుళికల సంబంధం(స్థితి, వీక్షణల) పొందితే అట్టి వ్యక్తికి దత్తత ద్వారా సంతాన అవకాశం ఉంటుంది.

## అథ వింశో z ధ్యాయ:

20 వ అధ్యాయము

ప్రశ్న జాతక సంవాదే సర్వత్ర ఫలనిర్ణయ: |
ఇతి సప్తమ భావో z థ జాతకేనాపి చింత్యతే || 1

ఏ విషయంలోనైనా జన్మ జాతకంలో మరియు ప్రశ్న జాతకంలో కూడ ఒకే విధమైన సూచనలుంటే ఫలితం ఖచ్చితమైందని చెప్పవచ్చు. కాబట్టి ఇప్పుడు జన్మ జాతకం ద్వారా ఒక వ్యక్తికి భార్యతో అతని జీవిత విధానం ఎలా సాగుతుందో వివరిస్తాను.

ప్రోక్తైషా పుత్రచింతా నృషు న హి ఘటతే దారహీనేషు నూనం
శ్రోతం స్మార్తం చ సర్వం గృహిషు చ నియతం కర్మజాతం యతో zత: |
కర్తవ్య స్స్యా దవశ్యం పరిణయవిధి: కర్మణే చాత్మజాప్త్యై
తస్మా దుద్వాహ చింతా మిహ మహదుదితాం వచ్మి పద్యై: నవీనై: || 2

గడచిన అధ్యాయంలో సంతానానికి చెందిన చర్చ వివిధ కోణాలలో విపులంగా జరిపాము. వివాహితులు కాని వారికి చట్టబద్ధమైన సంతానముండదు. వారికి శాస్త్ర విధి ప్రకారము కర్మలు చేయుటకు అర్హత లేదు. శ్రుతి, స్మృతులలో చెప్పిన రీతిలో వైదిక కర్మలను ఆచరించుటకు ఆ వ్యక్తి వివాహితుడవాలి. శాస్త్ర విధిననుసరించి కర్మలు చేయుటకు, సంతానం పొందడానికి వివాహం తప్పని సరి. వీటి కొరకు తన్ను తాను యోగ్యుడవడానికి వివాహమాడాలి. ప్రాచీన మహర్షులు ఎన్నో విధాలుగా వివాహాన్ని గురించిన వివరణలను ఇచ్చి ఉన్నారు. వివాహ విషయాలను క్రింద వివరించదలచినాను.

ద్యూన తన్నాథ తద్ ద్రష్టృ తద్యుక్త భృగు జాదయ: |
ఇహ సాధన భూతాని గుణదోష నిరూపణే || 3

జీవిత భాగస్వామికి సంబంధించిన అన్ని వివరాలు 7వ భావం, 7వ భావాధిపతి, 7వ భావాన్ని చూచే గ్రహాలు, 7వ భావంలోని శుక్రాది గ్రహాల ద్వారా తెలుసుకో వీలౌతుంది.

స్వస్వామి భూతాను గుణ స్వభార్యాం కుర్యు: అంగనానాం |
మేషాద్యా: ద్యూనగా: పుంసాం స్వ భావస్సో z థ కథ్యతే || 4

జీవిత భాగస్వామిని యొక్క ప్రవర్తన, 7వ భావాధిపతి యొక్క స్వరూప స్వభావాలను బట్టి నిర్ణయించాలి. ఒక వ్యక్తి యొక్క జాతకంలో 7వ భావం మేషాదిగా ఏ రాశిలో పడితే భార్య ఎట్టి స్వభావం కలదిగా ఉంటుందో స్థూలంగా క్రింద వివరిస్తాను.

దేవాలోకన తత్పరాన్న వరదా భాండౌఘ సంశోధినీ
స్నానోత్కా వసనోత్సుకా పరిమళే సక్తా చ భాండార్జనే |
వాక్ప్రౌఢా కుశలా చ వాగకరణే శ్రోత్రీ చ శాస్త్రాదికం
స్పార్శం సౌఖ్యమితాత్త ధాన్య నిచయా సత్కార్య వాణీ కలా || 5

పురుషుని జాతకంలో 7వ భావం మేషం అయితే రాబోయే భార్య తరచు దేవాలయాలను దర్శించేదిగా, వృషభం అయితే ధారాళం గా ఆహార వితరణ చేసేదిగా, మిథునమైతే గృహోపకరణాలను, వస్తు జాతాల్ని శుభ్రంగా, చూడముచ్చటగా ఉంచేదిగా,కర్కాట కమైతే శరీరశుభ్ర నిర్వహణలో దిట్టగా, సింహమైతే మత విషయాలపై ఆసక్తి, ఆభరణాలు అధికంగా ఉండేదిగా, కన్య అయితే వం ట పాత్రలు మొదలైన వాటిని శుభ్రంగా ఉంచుటతో బాటు పరిసర ప్రాంతాల్ని సువాసనోపేతంగా చేసేదిగా, తులలో ఉంటే మంచి మాటకారిగా, వృశ్చికంలో ఉంటే మంచి పాక ప్రవీణురాలుగా, ధనుస్సు అయితే పురాణప్రవచనాలు వినడంలోఆసక్తురాలుగా, మకర మైతే పడకలు గొప్పవిగాను, సున్నితమైన వస్త్రాలు గలదిగా, స్పర్శ సుఖం కోరేదిగా, కుంభమైతే వివిధ ధాన్యాలను నిలువచేసి ఉంచే దిగా, మీనమైతే కంచు పాత్రలు మొదలైన వాటిని చేర్చుకొనేదిగా, మృధుమధుర భాషిణిగా, కళలలో నిపుణురాలుగా ఉంటుంది.

వీర్యోనే ద్యూన భావే సతి చ తదధిపే వైరి నీచాంశకే వా
మూఢే వా పాపవీక్షాద్వయ సమధిగతే స్వామినో నో ऽసతాం చ |
ఏవంభూతే భృగౌ వా వ్యయ మృతిరిపుగే జన్మలగ్నే యదీయే
ప్రోద్వాహో నైవ సిద్ధ్యేత్ కథమపి ఘటిత శ్చేత్ మ్రియేతైవ భార్యా || 6

ఒకని జాతకంలో క్రింది పరిస్థితులుంటే ఆ వ్యక్తికి వివాహం జరుగకపోవడమో, వివాహమైనా భార్య దూరం కావడమో, మరణించడ మో జరుగుతుంది. 7వ భావం బలహీనమై పాపగ్రహ బాధితమై ఉండి శుభగ్రహ వీక్షణ కానీ, సప్తమ ప్రథమ భావాధిపతుల వీక్షణ కానీ లేకపోయినా, శుభ గ్రహ సంబంధం లేని సప్తమ భావాధిపతైనా, శుక్రుడు నీచను పొందినా, శత్రు నవాంశలో ఉండినా, అస్తంగ తులైనా, పాప గ్రహ సంబంధం పొందినా, లగ్నాధిపతి 6 8 12 భావాలలో పడడం కానీ జరిగి ఉండడం.

మాహేయే మదగే సదైవ విరహో నార్యా మృతిర్వా భవేత్
దృష్టే ऽస్మిన్ శనినా నిరీక్షిత యుతే నాన్యై: మ్రియేతైవ సా |
జీవస్సప్తమగో మృగే భృగుసుతో భృంగేచ జాయాహనౌ
హంత్యేవ ప్రథమాం వధూం వృషగత: చంద్రాత్మజ: సప్తమే || 7

జాతకంలో 7వ భావంలో కుజుడుంటే పురుషుడు భార్యకు దూరంగా ఉంటాడు లేదా భార్య మరణిస్తుంది. శుభ గ్రహ సంబంధం లేకుండా ఏడవ భావంలోని కుజుడు శని వీక్షణను పొందినా భార్య మరణిస్తుంది. మకరం ఏడవ భావమై అందు గురువున్నా, వృశ్చి కం ఏడవ భావమై అందు శుక్రుడున్నా భార్య మరణిస్తుంది. వృషభం ఏడవ భావమై అందు బుధుడుంటే మొదటి భార్య మరణి స్తుంది.

**మీనస్థో మదనే దినేశ తనయో హన్యాత్ వధూ నిశ్చయాత్**
**కన్యాయాం మదనే గురుర్యది సుఖే పాపశ్చ నశ్యే ద్వధూ: |**
**రంధ్రేశ: సుతపో ऽథవా మదగతో నృణాం నిహంత్యంగనాం**
**భార్యాస్యా ద్వికలా ऽస్త ధర్మసుత గౌ భాస్వత్ భృగూ చేత్సహ ||** 8

# అథ ఏకవింశో z ధ్యాయః

21 వ అధ్యాయము

**దంపత్యోః జన్మతారాద్యైః ఆనుకూల్యం పరస్పరం |**
**విచింత్యోపయమః కార్యః తత్ప్రకారో నిగద్యతే ||** 1

వివాహమాడదలచిన స్త్రీ పురుషుల జన్మ జాతకాలను పరిశీలించి వారిద్దరి వివాహం ఎంతవరకు యోగ్యమో సమంజసమో తెలుసు కొని వివాహం జరపాలి. దానికి గాను క్రింది విషయాలను పరిశీలిస్తాము.

**రాశిప్రోక్తం గ్రహోక్తం పునరుడు గదితం చోడు సంబంధిభిర్వా**
**వర్ణైర్యోన్యాగణైర్వా ముని విహగ మృగైః వేదభూతైశ్చ రజ్వా |**
**ప్రోక్తం యచ్చానుకూల్యం పునరపి వయసా చాష్టవర్గేణ సక్త్యా**
**సంచిత్యైతత్సమస్తం పరిణయన విధిః కల్ప్యతాం ప్రాశ్నికేన ||** 2

వివాహనిర్ణయం చేయడానికి ముందుగా ఈక్రింది అనుకూలతా పద్ధతులను ఉపయోగించాలి. రాశ్యధిపతి మైత్రి, నక్షత్ర మైత్రి,వర్ణ మైత్రి, యోని మైత్రి, గణ మైత్రి, పక్షి మైత్రి, మృగ మైత్రి, భూత మైత్రి, రజ్జు మైత్రి, వయో మైత్రి, అష్టక వర్గ మైత్రి, శక్తిత్వమైత్రి, ఆయువు. ఆ పైన ప్రశ్నజాతకం కూడ.

**అత్ర ప్రథమం రాశ్యనుకూల్యం. తత్ర సర్వసిద్ధిః**

**జన్మర్క్షతో ద్విత్రివేద బాణాంగ రాశిజోవర్జ్యః |**
**గ్రాహ్యో వరః భిన్న నక్షత్ర శ్చైకరాశిజః ||** 3

స్త్రీ జన్మ రాశి నుండి పురుషుని జన్మ రాశి 2వ, 3వ, 4వ, 5వ, 6వ రాశి కాకూడదు. ఇద్దరి జన్మ రాశులు ఒకటి అయితే చేయవ చ్చు. కానీ ఇద్దరివి ఒకే నక్షత్రం కారాదు. భిన్న నక్షత్రజాతులైతే చేయవచ్చు.

**ఓజ రాశి భువాం స్త్రీణాం మధ్యౌ షష్ఠాష్టమర్క్షజౌ |**
**యుగ్మ రాశి భువా నింద్యః షష్టజో z ష్టమ జ శ్శుభః ||** 4

స్త్రీ జన్మరాశి ఓజో రాశి అయితే దాని నుండి పురుషుని జన్మ రాశి 6, 8 అయితే వివాహం చేయడం పరవాలేదు. ఆమె జన్మ రాశి సమ రాశి అయితే అందుండి పురుషుని జన్మ రాశి 6వది అయితే పనికిరాదు. 8వది అయితే పరవాలేదు.

**స్త్రీ జన్మ భాత్ భవతి పుంసి కుటుంబజాతే**
**విత్తక్షయః తనయహాని రపత్యజాతే |**
**షష్ఠోద్భవే వ్యసన రోగ విపద్వియోగా**
**దుఃఖం సహోదర భవే సుఖజే విరోధః ||** 5

మాధవాచార్యుని అభిమతంలో స్త్రీ జన్మ రాశి నుండి పురుషుని జన్మ రాశి 2వది అయితే ధన నష్టం సూచితం. 5వది సంతాన నష్టాన్ని సూచించగా, 6వది వ్యాధి బాధను విడిపోవడాన్ని తెలుపుతుంది. 3వది ఐతే దుఖదాయకం, నాల్గవ రాశి అయితే సదవగాహన లేకపోవడం తగవులాటలు ఉంటాయి.

షష్ఠాష్టర్క్ష నాశస్యాన్న చేదేకాధి పత్యతా ।
అన్యోన్య మిత్ర భావశ్చ స్త్రీ పు మృక్షేశయోర్యది ।। 6

బృహస్పతి అభిమతం ప్రకారం స్త్రీ రాశి నుండి పుం రాశి 6 8 అయినా, అవి ఒకే గ్రహం ఆధిపత్యం క్రిందకి వచ్చినా, ఆ రాశ్యధిపతులిద్దరూ మిత్రులయినా ఇబ్బంది లేదు. లేకుంటే అన్ని విధాల నష్టాలు పతనం సూచితం.

వశ్యభావే తథాన్యోన్యం పరస్పరం ।
న చేత్షష్ఠాష్టమే దోష: తదా షష్ఠాష్టమ: శుభ: ।। 7

రెండు జాతకాలలో జన్మ రాశి 6 8 అయినా వశ్య మైత్రి, వేధా మైత్రి ఉంటే వివాహం అంగీకరించవచ్చు.

పరస్పర త్రికోణం చ ద్విర్ద్వాశకం తథా
సర్వదా బహుదోషాయ దంపత్యో: మైత్రభే z పి చ ।
సమసప్తమభం శ్రేష్ఠం అప్యరాతీ తయోర్ద్వయో: ।। 8

పుం జాతకంలో జన్మ రాశి, స్త్రీ జాతకంలో జన్మ రాశి నుండి నవమ, పంచమ, ద్విర్ద్వాదశ రాశులైతే వివాహం జరుపకూడదు. పరస్పరం సమసప్తకమైతే రాశ్యధిపతులు శత్రువులైనా వివాహం జరుపవచ్చు.

షష్ఠాష్టమే మరణవైర వియోగదోష:
ద్విర్ద్వాదశే విధనతా z ప్రజతా త్రికోణే ।
శేషేషు నైకవిధ సౌఖ్యయుతార్థ సంపత్
షష్ఠాష్టమ ప్రభృతి కేష్వపి వైరవేధే ।। 9

షష్ఠాష్టకం ఉంటే పరస్పరం గొడవలు, విడిపోవడం, మరణించడం జరుగుతుంది. 2 లేదా 12 రాశులలోఉంటే దారిద్య బాధ ఉంటుంది. 5వది అయితే సంతాన నష్టం. షష్ఠాష్టకం, వైర వేధ మొదలైనవి ఉన్నా వశ్యాదులుంటే సౌఖ్యము, సంపద ఇవి లభిస్తాయి.

కన్యాలిగో హరిష్విందు: తదంశే వా z థ లగ్నభం ।
సహస్యాద్యది దంపత్యో: సుపుత్రసిద్ధి: సదుర్లభా ।। 10

ఒక వేళ భార్యా భర్తలిద్దరి జాతకాలలో లగ్నం లగ్న నవాంశం, చంద్రుడు చంద్ర నవాంశం వృషభ కన్య వృశ్చిక సింహ రాశులలో పడితే సంతానం సుదుర్లభం.

మృగమీనౌ విహంగాఖ్యౌ అహి కర్కౌ సరీసృపౌ ।
పశవో మృగ సింహాజ గావ: ప్రాయ: పరే నరా: ।। 11

# ద్వా వింశో z ధ్యాయ:

22 వ అధ్యాయము

వరాహమిహిరేణోక్తం సంహితాయాం సవిస్తరం ।
గ్రహచార ఫలం యత్తత్ సంక్షేప్యాథ మయోచ్యతే ॥ 1

వరాహమిహిరుడు తమ బృహత్సంహితలో గోచారవశాత్ గ్రహాలు ఇచ్చే ఫలితాలను వివరించి ఉన్నారు. ఆ ఉద్గ్రంథంలో అతడిచ్చిన వివరాలను ఇక్కడ సంగ్రహంగా చర్చిస్తాను.

ఆయాసో విభవక్షయో z ధ్వ గమనం రోగశ్చ జన్మస్థితే
విత్త భ్రంశన వంచనాంబక రుజ: సూర్యే ద్వితీయస్థితే ।
స్థాన ప్రాప్తి రిపుక్షయార్థ నిచయారోగ్యం తృతీయ స్థితే
నారీ భోగ విఘాత ఆమయసముద్భూతి శ్చతుర్థస్థితే ॥ 2

జన్మ జాతకంలో చంద్రుడున్న రాశిలో రవి సంచరించే సమయంలో మానసిక అవిశ్రాంతి, కీర్తిప్రతిష్ఠలకు భంగం, ఉనికికి లోటు,శ్రమతో కూడిన పనులు, ఆరోగ్య భంగము ఏర్పడుతుంది. జన్మ రాశికి రెండవ రాశిలో రవి సంచరించే కాలంలో ధననష్టము, కంటి జబ్బులు, ఇతరుల వలన మోసపోవడం వంటివి అనుభూతిలోనికి వస్తాయి. తృతీయ రాశి సంచార కాలంలో పదోన్నతి, గౌరవ ప్రాప్తి, శత్రు నాశము, సంపదల వృద్ధి, ఆరోగ్య లాభం సూచితం. చతుర్థంలో రవి సంచరించే సమయంలో అడ్డంకులు, స్త్రీ సుఖభంగము, ఉదర రోగ బాధ ఉంటుంది.

సూర్యే పంచమగే నృణామరిగణై: రోగైశ్చ పీడా భవేత్
రోగాణాం ద్విషతాం శుచామపి తథా షష్ఠస్థితే సంక్షయ: ।
దైన్యం చాధ్వగమశ్చ సప్తమగతే కుక్ష్యుద్భవాశ్చామయా:
వైముఖ్యం వనితా జనస్య నృపతే ర్భీ: అష్టమస్థే రుజ: ॥ 3

రవి జన్మ రాశికి పంచమ రాశిలో ప్రయాణించే సమయంలో శత్రు రోగ బాధలు అనుభూతి లోనికి రాగా, ఆరవ రాశి సంచారకాలంలో శత్రు నాశము, మానసిక బాధా నివృత్తి సూచితం. సప్తమ రాశి సంచార కాలం అంత మంచిది కాదు. ప్రయాసతో కూడినప్రయాణాలు, సహాయ సహకారాలు అందక పోవడం, ఉదర రోగ బాధ ఎదురు చూడవలసి వస్తుంది. 8వ రాశి సంచార సమయంలో స్త్రీల/పురుషుల నుండి ఎదురింపు చర్యలు, ప్రభుత్వ లేదా అధికారుల అనాదరానికి గురి కావడం ఉండవచ్చు.రోగ బాధ కూడా ఉంటుంది.

ఆపద్దైన్య మహారుజో నవమగే వృత్తస్య భంగస్తథా
సంసిద్ధి: ఖలు కర్మణాం దశమగే సూర్యే జయస్సర్వత: ।
స్థానాప్తి ర్విభవో వినష్టగదతా చైకాదశస్థే భవేత్
వ్యాపారాశ్చ శుభప్రదో z త్ర సఫల స్స్యాత్ ద్వాదశస్థే ఫలం ॥ 4

నవమ రాశి సంచార సమయంలో చాలా ఎగుడుదిగుడులు, ఊహించని సమస్యలు, తీవ్ర అనారోగ్యం, ఒంటరితనం, వృత్తి భంగము సూచితం కాగా దశమ రాశి సంచారం మేలైనది. అన్ని రంగాలలో విజయం, ఉన్నత స్థితి అనే మంచి అనుభూతిలోనికి వస్తుంది. 11వ రాశి సంచార కాలంలో పదోన్నతి, అన్ని రంగాలలో అభివృద్ధి, రోగ నివృత్తి, శుభ కార్యాచరణలో పాల్గొనడం అనేవి అనుభూతిలోనికి వస్తాయి. 12వ రాశి సంచార కాలం మంచిది. అన్ని పనులు చక్కగా జరిగి మంచి ఫలితాలను ఇస్తాయి.

**మృష్టాన్నం శయనాంబరాదికమపి గ్లాని స్థితే జన్మని**
**స్యా ద్విఘ్న: సకల క్రియాసు విహతి ర్మానార్థయో రర్థగే ।**
**నారీవస్త్రసుఖార్థ లాభవిజయాస్సోత్థే చతుర్థే భయం**
**ప్రాప్తే పంచమమాయయా బహుశుచో విఘ్నోద్భవశ్చాధ్వని ।।** 5

చంద్రుడు జన్మ రాశిలో సంచరించే కాలంలో మృష్టాన్న భోజనము, శయన సుఖము, విలువైన వస్తువులు అందడం సూచితం కాగా ద్వితీయ రాశి సంచారం చేసే పనులలో విఘ్నాలు, అడ్డంకులు, కీర్తి భంగము, ధననష్టం ఎదురు చూడవలసి వస్తుంది. తృతీయ సంచార కాలంలో శారీరక మానసిక సుఖం, శుభ్ర నూతన వస్త్రాభరణ ధారణ, సంపదల ప్రాప్తి అనే శుభ ఫలితాలుంటాయి. నాల్గవ రాశి సంచారం భయ భ్రాంతుల్ని సూచించగా, పంచమ రాశి సంచారం పలు విధాల ఇబ్బందుల్ని, ప్రయాణాల్లో ఆటంకాల్ని ఇస్తుంది.

**షష్ఠస్థే సుఖ విత్త లబ్ధి రరిరుజ్నాశ: పునస్సప్తమే**
**సమ్యగ్భోజన మానవిత్త శయనా న్యాజ్ఞా చ భీ రష్టమే ।**
**ధర్మే బంధన భీతి కుక్షి తరుజో రాజప్రవృత్తి: ఖగే**
**లాభే బంధు సమాగమార్థ నిచయా దోషవ్యయౌ చ వ్యయే ।।** 6

ఆరవ రాశిలో చంద్ర సంచార కాలంలో ఆనందము, తృప్తి, సంపదల వృద్ధి, విరోధులతో సామరస్యంగా పోవడం, రోగప్రశమనంఅనేవి ఎదురుచూడవచ్చు. ఏడవ రాశి సంచారము కూడా శుభప్రథం. తృప్తికరమైన జీవనం లభిస్తుంది. ధనాదాయం, ఇతరుల నుండి బహుమతి ప్రాప్తి, మంచి నిద్ర, శరీర సుఖం సూచితం. 8వ రాశి సంచారం అగ్ని భయాదులను సూచించగా, 9వ రాశి సంచారం ఏకాంతత, ఉదర రోగ బాధల్నిస్తుంది. దశమ భావ సంచారం లాభాల్ని సూచించగా, 11వ రాశి చంద్ర సంచార కాలంలో అన్ని రంగాల్లో లాభాల్ని, బంధు ప్రీతి, బంధు సమాగమము ఫలితాలు కాగా, 12వ రాశి సంచారం ధన నష్టం, అన్ని పనులలో ఆటంకాలు అనుభూతులవుతాయి.

**భౌమే జన్మగతే విఘాత ఉదిత స్తస్మిన్ ద్వితీయస్థితే**
**పీడా స్యాన్నృపచోర వహ్ని రిపుభి: కార్శ్యం చ చింతామయై: ।**
**సత్వార్థాప్తి గుహ ప్రసాదరిపు సమ్మర్దాదికం విక్రమే**
**దుస్సంగోదరరుగ్ జ్వరాంగ రుధిరస్రావాశ్చతుర్థస్థితే ।।** 7

జన్మ రాశిలో కుజ సంచారప్పుడు అన్ని రంగాల్లో అడ్డంకులుంటాయి. ద్వితీయసంచార కాలంలో మానసిక శారీరక అనారోగ్యం,అధికారులు, దొంగలు, శత్రువులు, అగ్ని మొదలైన వాటి నుండి భయం, తృతీయసంచార కాలంలో వివిధ రీతుల్లో ఆదాయం,బలం, శ

# అథ చతుర్వింశో ऽ ధ్యాయ:

24 వ అధ్యాయము

**దేవ ప్రశ్నశ్చ భూపాల యుద్ధ ప్రశ్నావత: పరం**
**కథ్యంతే మృగయా ప్రశ్న శ్చత్వారశ్చ క్రమాదిహ ।।** 1

దేవతలు, ప్రభువులు యుద్ధ నిర్వహణ, వేటాడడం అనే విషయాలకు సంబంధించిన చర్చ ఈ ఆధ్యాయంలో సాగుతుంది.

**తత్రోపవిశ్య సకలీకృత చర్చితాత్మా**
**సంప్రీణిత స్వ గురు వర్య గుణాధినాథ: ।**
**విప్రాన్ ప్రతర్ప్య తపనీయ గవాది దత్వా**
**మౌహూర్తికోత్తమ సముక్త విశిష్ట లగ్నే ।।** **2**

దేవం ప్రతిష్ఠాపయేత్

దేవతా ప్రతిష్ఠను ఈ క్రింద తెలిపిన రీతిలో నిర్వహించ వలసి ఉంటుంది. నిర్ణీత రీతిలో పవిత్రమైన చోట ప్రతిష్ఠను నిర్వహించే ప్రజారి ఆసీనుడు కావాలి. ధ్యానాదుల ద్వారా ముందు తన్ను తాను పవిత్రుని కావించుకోవాలి. ఆత్మ పూజను కావించాలి. ఆ పైన గురు ధ్యానం చేయాలి. ఆ పైన గణపతిని పూజించాలి. బ్రాహ్మణులకు బంగారు, వస్త్రము, గోవు మొదలైన వానిని దానంగా ఇవ్వాలి. శుభ ముహూర్తంలో ప్రతిమను ప్రతిష్ఠించాలి.

**అథ ప్రతిష్ఠాస్నపనాద్యనంతరం సమాచరేత్ పర్వసు పర్వసూత్సవం ।**
**తతో ऽ ను సంవత్సరముక్త వాసర వ్యవస్థయా చాఖిల సంపదాప్తయే ।।** 3

దేవతా ప్రతిమ ప్రతిష్ఠానంతరం ఆ ప్రతిమకు అభిషేకం, ఉత్సవము జరపాలి. ప్రతిష్ఠ జరిపిన రోజు లేదా శుభకరమైన రోజునునిర్ధారించుకొని ప్రతి సంవత్సరం ఆనాడు ఉత్సవం జరపాలి. అతి జాగరూకతతో నిర్వహించే ఈ సాంవత్సరిక ఉత్సవం వలనఅంతటా మంచి అభివృద్ధి కానవస్తుంది.

**దేవే స్వ భక్త జనతా ऽ నుజిఘృక్షయార్చా**
**స్యాదౌ తథా నియత సన్నిధి మాదధానే ।**
**శ్రేయో దురాసరతయా తదుపాసనార్థం**
**స్యాచ్చే న్నిమిత్తమథ నిష్కృతి మాదధీత ।।** **4**

ఆ ప్రతిమలో కంటికి కానరాని విధంగా భగవంతుడు నెలకొని ఉండి భక్తులను అనుగ్రహిస్తూ ఉంటాడు. ఆ అదృశ్య శక్తి, చైతన్యము అనేది భక్తులకు శాశ్వతమైన ఖచితమైన అభివృద్ధిని అందిస్తుంది. కొన్ని సందర్భాలలో కాలాంతరంలో చైతన్యం తగ్గినట్లుగా అనిపిస్తే సాధారణ శక్తిని నెలకొల్పడానికి కావలసిన ప్రక్రియలను నిర్వహించాలి.

**క్షేత్రే మృతిర్జననమంగణ మండపాదౌ**

మూత్రాసృగాది పతనం పతితానివేశ: ।
సోలూక గృధ్ర కరట శ్వ ఖరోష్ట్రకోల
క్రోష్ట్వాక్ష డుండుభ పురస్సర మృగప్రవేశ: ।। 5
ఛత్రాక నాఖు మధుకాది సముద్గయో చా
స్వేదప్రరోద హసితాని తథా ప్రదాహ: ।
బింబస్య పాతచలనాది రథాంగభంగ
పూజావిలుప్తి రథవా సతి దృష్ట దోషే ।। 6
క్షుద్రాన్యమంత్ర యజనం ప్రతిషిద్ధ దుష్ట
పుష్పాది పూజన మథో మరిచాది లేప: ।
ఏతాని తంత్ర కథితాని నిమిత్తకాని
జ్ఞేయాని తంత్రగురు లాఘవ భేదవంతి ।। 7

దైవ శక్తి, దైవ కళలు తగ్గినదని, లోపించినదని తెలుకోదగిన కొన్ని విషయాలు. 1. గుడి ప్రాగణంలో జీవుల జననం గాని, మరణం గాని జరగడం, 2. గర్భ గుడిలో కాని, మండపంలో కాని ప్రకృతి సిద్ధమైన అరుపులు వినపడడం. 3. జనులను లోనికి రానీయని అడ్డంకులు. 4. గుడ్లగూబ, కాకి, డేగ, కుక్క, గాడిద, ఒంటే, పంది, కొండముచ్చు, దుందుభి మొదలైన జంతువులు గుడి లోనికి రావడం. 5. గర్భ గుడిలో పాము పుట్ట, కన్నాలు, చీమల పుట్ట మొదలైనవి కానరావడం. 6. ప్రతిమకు చెమటపట్టడం, ప్రతిమ ముఖంలో దుఖము, సంతోషము కావరావడం, 7. ప్రతిమ వేడెక్కడం కదలడం, పడడం మొదలైనవి జరగడం, రూపు తప్పడం, ప్రతిమలో కొన్ని భాగాలు ఊడిపడడం, 8. కారణం లేకుండగనే పూజాది నిర్వహణ ఆగిపోవడం, 9. నిషిద్ధమైన పూజా విధానాలు నిర్వహింపవలసి రావడం, వాడకూడని పూలతో అర్చన, అలంకారాదులు చేయవలసి రావడం, 10. ఘాటైన వస్తువులతో ప్రతిమను రుద్దడం మొదలైనవి కారణాలౌతాయి.

ప్రాసాదార్చా పి విశ్వేశితురిహ వపుషీ స్థూలసూక్ష్మే యతో z త:
అత్రాధారాధేయభావాదిత రత భవో z న్యత్ర చాభ్యేతి దోష: ।
దోషే z త్రైకస్థితేప్యవరతు తదుభయో: శోధనం స్థానసంస్థే
తద్వచ్ఛోదనాద్యం యది న పరకృతావస్తుత: క్షాలనేయం ।। 8

ప్రాసాదమనేది భగవంతుని శరీరము. బింబమనేది భగవంతుని సూక్ష్మ శరీరము. ప్రాసాదం ఆధారం. బింబం ఆద్యేయం. ఈ రెంటిలో ఏ ఒక్క దానికి భేదమేర్పడినా రెంటినీ పరిశుద్ధం చేయాలి. గర్భగృహం దాటి నాలుగు ప్రాకారాల నడుము పరిశుచీకరణ ప్రక్రియలు నిర్వహించాలి. ఎక్కువ దోషం లేకుంటే పుణ్యహవాచన జలాన్ని (కలశాభిషేక జలాన్ని) ప్రోక్షిస్తే చాలు.

జీర్ణోద్ధృతిం స్థాపితమత్ర బింబ గృహాది జీర్ణౌ సపదీతి కుర్యాత్ ।
దు: స్థో z న్యథా చేత్ విపదే తథా స్యాత్ సుస్థో z త్రదేవో యది సమ్పదే స్యాత్ ।। 9

బింబమునకు, ప్రాసాదమునకు వేరే ఏదైనా కొన్నిటికి భంగం ఏర్పడితే వెనువెంటనే సరిచేయాలి. లేనిచో చాలా సమస్యలు ఎదురౌతాయి. పై విధంగా దోష నిర్మూలనం వలన ప్రతిమకు తొలుత ఉండిన దైవ శక్తి మరలా పుంజుకొంటుంది. భగవంతుని స్థితి ఉంటుంది.

నిర్దోషే సుగుణే ముహూర్తసమయే పూర్వప్రతిష్ఠా తత:
పూజాచానుదినం యధావిధి తథా ప్రత్యబ్దమప్యుత్సవ: ।

# అథ పంచ వింశో z ధ్యాయ:

25 వ అధ్యాయము

వీణా సంక్రమణే రవేర్జలగృహాంశస్థో నిశానాయక:
శుక్రోర్కాద్ధనరి:ఫగశ్చ యది చేత్ వృష్టి: ప్రభూతా భవేత్ ।
రాహ్వోరార్కసుతా శ్శశాంక తపనౌ చావా శ్రిసంస్థౌ యదా
శుక్రజ్ఞౌ స్థిరరాశిగౌ చ సమయ: సో z యం మహావర్షకృత్ ॥ 1

మిథునంలో రవి ప్రవేశించే సమయంలో చంద్రుడు జలరాశినవాంశలోను, శుక్రుడు రవికి 2 లేదా12 స్థానాల్లోను ఉన్నప్పుడు మంచి వర్షపాతము. రవి,చంద్ర,కుజ,శని రాహువులు జలరాశిలోను, బుధచంద్రుల యుతి స్థిర రాశిలోను ఉన్నప్పుడు మంచి వర్షపాతము.

ఆదిత్య శుక్రావేకార్క్షౌ ఏకాంశే బుధసంయుతే ।
యది భూ: వర్ష పూర్ణా స్యాత్ జలర్క్షాంశే న సంశయ: ॥ 2

రవి బుధశుక్రులు ఒకే రాశిలో నవాంశలో చేరి ఉన్నప్పుడు గొప్ప వర్షపాతము. ఆరాశి నవాంశలు జలరాశులయితే మహావర్షపాతమ ు ఇందులో సందేహమే లేదు.

ఏకాంశక సమాయుక్తే శుక్రజ్ఞౌ మూఢతాం గతౌ ।
శుక్రాదధస్తాత్ భౌమశ్చేత్ బహువర్ష సమాగమ: ॥ 3

బుధశుక్రులిద్దరు ఒకే రాశిలో ఒకే నవాంశలో ఉండి అస్తంగతులు కాగా శుక్రుడు కుజునకు వెనుక చేరినపుడు గొప్ప వానలు పడు తాయి.

స్థలగతే మార్తాండే జలవర్గస్థేషు చంద్రబుధ భృగుషు ।
ఇంద్రధను ర్వారుణ్యాం దిశి పశ్యేత్ వర్షణం భూరి ॥ 4

రవి భూతత్వ రాశిలో, చంద్రబుధశుక్రులు జలతత్వ రాశిలో ఉండగా పడమట ఇంద్రధనుస్సు కానవస్తే అధిక వర్షపాతం సూచితం.

ఐంద్ర్యామింద్రధను: పశ్యేత్ జలవర్గ స్థితే విధౌ ।
స్థలవర్గే శనౌ చారే యది వర్షం మహత్ భవేత్ ॥ 5

చంద్రుడు జల రాశి వర్గలలో, కుజ శనులు భూతత్వ వర్గలలో ఉండగా తూర్పున ఇంద్రధనుసు కానవస్తే అధికవర్షపాతం.

వృష్టిం కరోత్యవృష్ట్యాం వృష్ట్యాం వృష్టిం నివారయేత్ ।
ఐంద్ర్యాం పశ్చాత్ సదైవ వృష్టిం కులిశభృత: చాపమాచష్టే ॥ 6

వర్షాకాలంలో తూర్పున ఇంద్రధనుసు కానరాగా వానరాదని చెప్పాలి. ఇతర ఋతువులలో తూర్పున ఇంద్రధనుసు కానవస్తే అధి క వర్షపాతం. వర్షఋతువులో పడమట ఇంద్రధనుసు అధికవర్షాన్ని ఇస్తుంది.

అర్క రశ్మిషు జీమూతఛాదితేషు ఫలాంతరే ।
కరసంఘోర్కవద్ దృశ్య: ప్రతిసూర్య స్స ఈర్యతే ॥ 7

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Prasnamarga+2](http://kinige.com/book/Prasnamarga+2)**

* * *